ఆత్మ విశ్వాసంతో అద్భుతాలు సాధించవచ్చు

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్, అధికారులు

కామారెడ్డి, మార్చి 19: దివ్యాంగ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుతాలు సాధించవచ్చని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో దివ్యాంగ విద్యార్థులకు బుధవారం ఉపకరణాల పంపిణీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపాలని సూచించారు. 2014లో నిర్వహించిన సివిల్స్‌లో ఓ దివ్యాంగ విద్యార్థి టాపర్‌గా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. జిల్లాలోని 207మంది దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో రాజు, ఆర్డీవో వీణ, జిల్లా సంక్షేమాధికారి ప్రమీల, అలీమ్ కో ప్రతినిధులు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగవేందర్, కృష్ణచైతన్య, వేణుగోపాల్, గెజిటెడ్ హెచ్ఎం శ్రీపతి, ఇన్‌చార్జి హెచ్ఎం గోవర్ధన్, సహిత విద్య రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికీ ఒక పోలీసు అధికారి

ఎస్పీ రాజేశ్ చంద్ర

మాట్లాడుతున్న ఎస్పీ రాజేశ్‌చంద్ర, పక్కన ఏఎస్పీ చైతన్యారెడ్డి

కామారెడ్డి, మార్చి 19: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామానికీ ఓ పోలీసు అధికారి ఉండాలని ఎస్పీ రాజేశ్‌చంద్ర జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్ల ఎస్‌హెచ్‌వోలకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్‌హెచ్‌వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశీలించి ఫైనల్ చేయాలనారు. పోక్సో గ్రేవ్ కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరగా విచారణ పూర్తిచేసి, కోర్టులో నిర్ణీత సమయంలో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్షులతో ముందుగా మాట్లాడి కోర్టులో సాక్ష్యం చెప్పే విషయంలో అన్ని విషయాలు పూర్తిగా తెలియజేయాలన్నారు. ఫిర్యాదుల విషయంలో సమాచారాన్ని మొబైల్‌లో అందజేయాలని సూచించారు. ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. సీసీ కెమెరాలతో నేరాల కట్టడి సాధ్యమని అన్నారు. సమావేశంలో ఏఎస్పీ చైతన్యారెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి

వృత్తి నైపుణ్య పరీక్షకు హాజరైన మత్స్యకారులు

రాజంపేట, మార్చి 19: మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి సూచించారు. జిల్లా మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని మత్స్యకారులకు మండలంలోని ఆర్గొండ గ్రామంలో బుధవారం వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. బోడగుట్టలొద్దిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 29మంది మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి శ్రీపతి మాట్లాడుతూ.. మత్స్యకారులు కలిసికట్టుగా సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని సూచించారు. కార్మికులకు త్వరలో గుర్తింపు కార్డులు అందజేస్తామని, సొసైటీలో ఉన్న సభ్యులకు బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మత్స్యశాఖ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి

పాల్వంచ జడ్పీహెచ్ఎస్‌ను పరిశీలిస్తున్న డీఈవో రాజు

మాచారెడ్డి, మార్చి 19 : పదోతరగతి పరీక్షల కోసం కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఈవో రాజు అన్నారు. పాల్వంచ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌ను ఆయన బుధవారం సందర్శించారు. విద్యార్థులకు సరిపడా డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, సెంటర్‌లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయనవెంట పాల్వంచ ఎంఈవో రామ్ మనోహర్‌రావు, జిల్లా కో-ఆర్డినేటర్ వేణుగోపాల్ ఉన్నారు.

మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ

బాన్సువాడ, మార్చి 19: విద్యార్థుల యూనిఫారాల కొలతలు, కట్టింగ్, కుట్టడంపై మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు మండల కేంద్రంలో శిక్షణ ఇస్తున్నారు. రెండో రోజు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో శిక్షకులు అంజు, రాజేశ్వరి, సల్మా, మహిమూదా కలిసి మొత్తం 60 మంది సభ్యులకు కుట్టడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు పద్మ, గంగాధర్, సిబ్బంది రమాదేవి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

బాన్సువాడ రూరల్, మార్చి 19: ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో బషీరోద్దీన్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు సురేశ్, శ్రీధర్‌రెడ్డి నాగరాజుకు సూచించారు. మండలంలోని రాంపూర్, రాంపూర్‌తండా, పులికుచ్చ తండా గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీ, డంపింగ్‌యార్డు, వైకుంఠధామాలను పరిశీలించారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని సూచించారు.

రేపు దోమకొండ డెయిలీ మార్కెట్ వేలం

బీబీపేట్(దోమకొండ) మార్చి 19: దోమకొండ డెయిలీ మార్కెట్‌కు ఈనెల 21వ తేదీన వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి యాదగిరి బుధవారం తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం పది గంటలకు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని సూచించారు.

పీడీఎస్ బియ్యంపై విచారణ

నస్రుల్లాబాద్, మార్చి 19: బీర్కూర్ మండలం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో 14 క్వింటాళ్ల 46కిలోల పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టాయని గ్రామస్తులు పౌరసరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జునరావు ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ షరీఫ్ బుధవారం విచారణ చేపట్టారు. రేషన్ దుకాణంలో బియ్యం సరిగానే ఉన్నాయని ఆయన తెలిపారు.

దాత సహకారం.. హాస్టల్ గదుల నిర్మాణం

బీబీపేట, మార్చి 19: బీబీపేటలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో గదులు ఇరుకుగా ఉండి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విషయాన్ని జనగామకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ప్రభుత్వం కొత్త భవనాన్ని మంజూరు చేసే వరకు తన సొంత స్థలంలో భవనం నిర్మించి ఇస్తామని తెలిపారు. అందులో భాగంగా నూతన గదుల కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు కలిసి బుధవారం భూమి పూజ చేశారు. వెంటనే స్పందించిన సుభాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఆశ వర్కర్లను రాత్రి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీఎంహెచ్‌వో చంద్రశేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు. - కామారెడ్డి, మార్చి 19

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమానికి తరలివెళుతున్న ఆశ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. కలెక్టర్ కార్యాలయం ముట్టడికి వెళుతున్న వారిని అదుపులోకి తీసుకుని తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

-లింగంపేట(తాడ్వాయి), మార్చి19

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాన్సువాడ, మార్చి 19: నియోజకవర్గంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తన స్వగృహంలో లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. మొత్తం 15మందికి రూ.4లక్షల 73వేల విలువ చేసే చెక్కులు పంపిణీ చేశారు.

విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

భిక్కనూరు, మార్చి 19: విద్యుత్ షాక్‌తో ఒకరు మృతిచెందిన ఘటన బస్వాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన రాములు(40) బస్వాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం వద్ద పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

మొక్కల రీ ప్లాంటేషన్

బాన్సువాడ టౌన్, మార్చి 19: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో రోడ్డు డివైడర్ల మధ్యలో ఉన్న మొక్కలు, చెట్లను తీసి పలు ప్రాంతాల్లో నాటుతున్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కామారెడ్డి, మార్చి 19: జిల్లావ్యాప్తంగా బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కెమిస్ట్రీ, కామర్స్ పరీక్ష నిర్వహించారు. మొత్తం 7,948మందికి 7,719మంది హాజరవగా.. 229 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. ఒకేషనల్‌లో 1,865మందికి 1,695మంది హాజరవగా.. 170మంది గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కామారెడ్డి రూరల్, మార్చి 19: శ్రీనివాస రామానుజన్ గణిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షల్లో చిన్న మల్లారెడ్డి బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన నిహారిక, నిఖిల, సాయిచరణ్ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు వారికి శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణను హెచ్ఎం కె.సాయిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

రేకుల షెడ్డుల్లో నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మాచారెడ్డి, మార్చి 19: మాచారెడ్డి మండల కేంద్రంతోపాటు, గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో రేకుల షెడ్డుల్లో నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ రావుల వినోదాప్రభాకర్ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. వేసవి కాలంలో చిన్న పిల్లలు రేకుల షెడ్లలో ఎండకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయాన్ని డీఈవో రాజుకు ఫోన్‌లో ఫిర్యాదుచేయగా.. దురుసుగా మాట్లాడారని, ఇష్టం వచ్చింది చేసుకో అని ఫోన్ కట్ చేశారని మాజీ ఎంపీటీసీ తెలిపారు. ఆయనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంఈవో దేవేందర్‌రావుకు ఫిర్యాదుచేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కామారెడ్డి, మార్చి 19: రాష్ట్రస్థాయి జావెలిన్ త్రో పోటీలకు క్రీడాకారుల ఎంపికను జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అండర్-14, 16, 16, 18, 20 ఏండ్ల విభాగంలో మెన్, ఉమెన్ సెలెక్షన్ల ప్రక్రియను చేపట్టారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఈనెల 23వ తేదీన కొల్లూరులోని గాల్డియం స్టేడియంలో నిర్వహించనున్న పోటీలకు ఎంపిక చేశారు. ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 180మంది క్రీడాకారులు హాజరయ్యారు. డీఈవో రాజు, రోటరీ పీడీజీ హన్మంత్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జైపాల్ రెడ్డి, అనిల్ కుమార్, సెక్టోరియల్ అధికారి శర్మ, అతీకుల్లా, డీన్ నవీన్ కుమార్, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, నరేశ్ రెడ్డి, శివాగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తున్న చిన్నారి బాలసదనానికి తరలింపు

రామారెడ్డి, మార్చి 19 : మండల కేంద్రంలో కొన్ని రోజులుగా బస్టాండ్ ప్రాంతంలో భిక్షాటన చేస్తున్న చిన్నారిని సీడబ్ల్యూసీ అధికారులు బుధవారం ఆధీనంలోకి తీసుకున్నారు. చిన్నారిని 1098 వాహనంలో తరలించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ స్వర్ణలత ముందు హాజరుపరిచారు. ఆమె ఆదేశానుసారం బాలసదనం హోమ్‌కు తరలించారు. రెస్క్యూ చేసిన వారిలో డీసీపీయూ ఐసీ సంతోష్, సీహెచ్ ఎల్ స్వరూప, పైలట్ మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Chimnapol Gangagoud** S/o Chimnapol Ram Goud, Age 50 Yrs, Occ:Business, R/o H.No.3-67, Pedda Edgi (V) Jukkal (M), Kamareddy (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the open place (Dismantled house) bearing H.No.5-28/23/23 (T.Pin No.996) admeasuring 33'X33'=1089 Sq.Fts equal to 121 Sq.Yds situated at Pedda Edgi Village of Jukkal mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Pedda Edgi, under the jurisdiction of Regn.Sub Dist Bichkunda and Dist.Regn.Nizamabad.

Bounded as below, East : House of Sai Kumar, West : House of Veeresham,North : House of Pappu Gopal,South : Gram Panchayat Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

బిచ్కుంద, మార్చి19 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూమి లేని ప్రతి కుటుంబానికీ 12వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్ గొండ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి పేద కుటుంబానికి ఆత్మీయ భరోసా ఇస్తానని చెప్పి ఇప్పుడు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి పని చేసే కూలీలకే ఇస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన పెన్షన్, నూతన రేషన్ కార్డులు, 14రకాల నిత్యావసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వీడ్కోలు

నిజాంసాగర్, మార్చి 19 :మండలంలోని అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటరామిరెడ్డి జిల్లా టీఆర్టీవో అధ్యక్షుడు కుశాల్, కార్యదర్శి పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక కార్యకర్త కిశోర్, బాన్సువాడ పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు జోసెఫ్, సమత, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి అందజేత

నిజాంసాగర్, మార్చి 19 : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి విద్యార్థులు 350 మందికి 'మనకోసం మనం' స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు పట్లోళ్ల కిశోర్‌కుమార్ బుధవారం తన సొంత ఖర్చుతో పరీక్ష ప్యాడ్లు, ఇతర సామగ్రి అందజేశాడు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌ని ఎంఈవో తిరుపతిరెడ్డి అభినందించారు.

నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి

నిజాంసాగర్, మార్చి 19 : పశువులు తాగే నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి చెందిన ఘటన మహ్మద్ నగర్ మండలంలోని సింగీతం గ్రామంలో చోటు బుధవారం చేసుకున్నది. బాన్సువాడ పట్టణ సీఐ అశోక్ కథనం ప్రకారం.. బిచ్చ దుర్గాభవాని (3) ఇంటి ముందర పశువులు తాగే నీటి తొట్టె ఉన్నది. చిన్నారి అక్కడే అడుకుంటూ ప్రమాదవశాత్తు తొట్టెలో పడిపోయింది. తల్లిదండ్రులు ఇంట్లో పని చేస్తున్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు

పరీక్ష సామగ్రి పంపిణీ

మాచారెడ్డి, మార్చి 19 : పాల్వంచ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత కేశిరెడ్డి గురువేందర్‌రెడ్డి బుధవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు భయం లేకుండా పరీక్షలు రాసి, ఉత్తమ ఫలితాలతో సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోవర్ధన్‌రెడ్డి, పీజేఆర్, మంజీరా కాలేజీల ప్రిన్సిపాళ్లు విజయ్‌కుమార్, సత్యనారాయణ, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PASSPORT MISSING

★I. NUKALA MADHU S/o NUKALA NARSAIAH R/o H.No: 6-59, Vill & Mdl: Kammarpally, Dist Nizamabad, T.S నా యొక్క పాస్‌పోర్ట్ నెం .S1975929 గలది. తేది 27-02-2025 రోజున ఆర్మూర్ నుండి కమ్మర్‌పల్లి బస్టాండ్‌కు RTC బస్‌లో వెళ్లుతున్నప్పుడు పడిపోయినది. ఎవరికైన దొరికినచో సం॥ సెల్: 9392623274.

NTZ- 338542

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-330663-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

BUILDING FOR SALE

★New RCC Building 2BHK ,H:No 4-2-21 built in 484Sq.yard plot for Sale @ 70 Lacs, near :DSP Office, Opp: Vani Vidyanikethan School, Shakar Nagar, Bodhan, Mob: 9960996111. Gulf NRI's , Employees, Business person can contact directly.

NTZ-338564

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

లింగంపేట, మార్చి19: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి పని చేస్తున్న కూలీలకు ఎంపీడీవో నరేశ్ బుధవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. రాంపూర్, జల్దిపల్లి, కొండాపూర్, భవానీపేట, ముంబాజీపేట గ్రామాల్లో చేస్తున్న పనులను పరిశీలించిన ఎంపీడీవో.. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున పనులకు ఉదయం హాజరుకావాలని సూచించారు. అనంతరం కొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఆయనవెంట ఈసీ రాజు గ్రామ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మేట్లు ఉన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 19: మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో బుధవారం మురికి కాలువలను పంచాయతీ సిబ్బంది శుభ్రం చేస్తున్న తీరును ఎంపీడీవో ప్రకాశ్ పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పల్లెప్రకృతి వనం పరిశీలించి, ఎండలు తీవ్రంగా ఉన్నందున మొక్కలు, చెట్లు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శి రాజు తదితరులున్నారు.

చిరు ధాన్యాల్లో పోషకాలపై అవగాహన

పోచారం గ్రామ చావిడి వద్ద రాగి లడ్డూలు తయారు చేసి వాటిలో ఉండే పోషకాలపై గ్రామస్తులకు వివరిస్తున్న ఎన్ఎస్ఎస్ అధికారులు, వలంటీర్లు

నాగిరెడ్డిపేట, మార్చి19: పోచారం గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న వరి పంటలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బుధవారం సందర్శించారు. శివారులోని మాజీ ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి సాగు చేస్తున్న వరంగల్, టీజీఎల్ జేజీఎల్, డబ్ల్యూజీఎల్ రకం పంటల విధానం, సాగు పద్ధతుల గురించి వివరించారు. వాటిలో వచ్చే చీడపీడలపై ఏవో సాయికిరణ్ విద్యార్థులకు వివరించారు. ఉదయం వేళ గ్రామంలో ర్యాలీగా తిరిగి స్వచ్ఛతాహిసేవా, స్వభావ సేవా స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛతతో కూడిన నినాదాలు చేశారు. అనంతరం గ్రామ చావిడి వద్ద గ్రామస్తులతో కలిసి చిరుధాన్యాల పంటలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. రాగి పిండితో తయారు చేసిన వంటకాలను గ్రామస్తులతో కలిసి ఆరగించారు. వాటిలో ఉండే పోషకాలతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలతో తయారు చేసుకున్న వంటకాలను తినాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ మీనా, డాక్టర్ చైతన్య, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

గ్రామకార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న లింగంపేట ఎంపీడీవో

బుర్నాపూర్‌లో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీవో రాము

లింగంపేట, మార్చి 19: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఎంపీడీవో నరేశ్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్‌భగీరథ నీరు రాని రోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో మల్హారీ, ఏపీవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పై అవగాహన ..

పెద్ద కొడప్‌గల్ (పిట్లం),మార్చి 19 : పిట్లం మండలంలోని బుర్నాపూర్ గ్రామంలో బుధవారం తాగునీటి సమస్య పై గ్రామస్తులకు ఇన్‌చార్జి ఎంపీవో రాము అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి సమస్య రాకుండా 1హెచ్‌పీ మోటర్లను సమయం ప్రకారం ఆన్ ఆఫ్ చేస్తూ నీటిని వృథా చేయకుండా వినియోగించుకోవాలని సూచించారు.

సమస్య తలెత్తకుండా చూడాలి..

బిచ్కుంద, మార్చి19 : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి డీఎల్పీవో సత్యనారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని చిన్న దడ్గి గ్రామాన్ని ఆయన బుధవారం సందర్శించారు. గ్రామంలోని పశువుల తొట్టెలో కొన్ని రో